



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
జూన్ 12, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## ఖమ్మం ఘటనపై ప్రభుత్వాన్ని నిలదీసిన హరీశ్‌రావు

నిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితురాలిని పరామర్శ

ఉచిత వైద్యం అందించడంలోనూ వైఫల్యమని విమర్శ

రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్

రోజురోజుకూ పెరుగుతున్న పోక్సో కేసులపై ఆందోళన

బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ



ఖమ్మం : తెలంగాణలో బాలికల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా క్షీణించిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఖమ్మం జిల్లాలో బాలికపై జరిగిన దారుణ ఘటన రాష్ట్రాన్ని కలచివేసిందని పేర్కొంటూ, ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని గురువారం ఆయన పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన హరీశ్‌రావు, ఈ ఘటన ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించారు. అభంశుభం తెలియని చిన్నారిపై జరిగిన పాశవిక దాడి ప్రతి ఒక్కరినీ కలచివేస్తోందని

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణకు 7 వరాలు కోరిన రేవంత్

మెట్రో నగరాల అభివృద్ధికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ప్రతిపాదన

హైదరాబాద్‌కు లక్ష కోట్ల కేంద్ర పెట్టుబడుల డిమాండ్

మెట్రో రెండో దశ, రీజినల్ రింగ్‌రోడ్డు ఆమోదానికి విజ్ఞప్తి

మచిలీపట్నం పోర్టుతో తెలంగాణకు సముద్ర అనుసంధానం ప్రతిపాదన

వరంగల్ విమానాశ్రయం, ఐఐఎం ఏర్పాటుకు కేంద్ర సహకారం కోరిన సీఎం

విద్య, నైపుణ్యాభివృద్ధితో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

న్యూఢిల్లీ : ఢిల్లీ వేదికగా జరిగిన నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణ భవిష్యత్ అభివృద్ధి అజెండాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్రం ముందుంచారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన చోదక శక్తులుగా నిలుస్తున్న మెట్రో నగరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరిన ఆయన, హైదరాబాద్‌తో పాటు ఢిల్లీ, ముంబయి, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు నగరాల కోసం ప్రధానమంత్రి కార్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేక "ఎం-6 టాస్క్‌ఫోర్స్" ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ నగరాల మౌలిక సదుపాయాల విస్తరణకు ఒక్కో నగరానికి లక్ష కోట్ల రూపాయల చొప్పున కేంద్రం పెట్టుబడి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. వికసిత్ భారత్-2047 లక్ష్య సాధనకు విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి రంగాలే ప్రధాన ఆధారాలని పేర్కొన్న ముఖ్యమంత్రి, తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న విద్యా సంస్కరణలను సమావేశంలో వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ తరగతులు, ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్, పాఠశాల బస్సులు, క్రీడా వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే క్యాంపస్‌లో విద్య అందించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు సామాజిక సమానత్వానికి దోహదపడతాయని చెప్పారు. కృత్రిమ మేధ ఆధారిత భవిష్యత్ ప్రపంచానికి యువతను సిద్ధం చేయాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని, రాష్ట్రంలోని ఐటీఐలను ఆధునిక సాంకేతిక శిక్షణ కేంద్రాలుగా మార్చేందుకు టాటా గ్రూప్‌తో ఒప్పందం కుదుర్చుకున్నామని

(మిగతా 2వ పేజీలో)






## అనిశ్చితిలోనూ అభివృద్ధి పరుగు

ప్రపంచ అస్థిరత మధ్య
భారత్ వృద్ధి పథంలో దూసుకెళ్తోందన్న ప్రధాని

రాష్ట్రాల అభివృద్ధే వికసిత్ భారత్‌కు బలమైన పునాది

యువత సాధికారత, నైపుణ్యాభివృద్ధిపైనే భవిష్యత్ నిర్మాణం

మహిళా శక్తి భాగస్వామ్యంతో వేగవంతమైన ఆర్థిక ప్రగతి

డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణకు సమష్టి కార్యాచరణ అవసరం

నీతి ఆయోగ్ వేదికగా సహకార సమాఖ్య స్ఫూర్తికి ప్రాధాన్యం

న్యూఢిల్లీ :ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, ఆర్థిక అనిశ్చితులు, భౌగోళిక ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ భారత్ మాత్రం అభివృద్ధి మార్గంలో ధైర్యంగా ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. దేశ భవిష్యత్ లక్ష్యాల సాధనలో రాష్ట్రాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, రాష్ట్రాలు బలపడితేనే వికసిత్ భారత్

(మిగతా 2వ పేజీలో)

## అత్యధిక వేడి ముప్పున్న ప్రపంచ టాప్-30 నగరాల్లో హైదరాబాద్!

ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ అధ్యయనంలో వెల్లడి

వేగంగా పెరిగిన నగరీకరణ, పచ్చదనం తగ్గడమే ప్రధాన కారణాలు

ఈ వేసవిలో రికార్డు స్థాయిలో 47 రోజులు 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు

భారత్ నుంచి 14 నగరాలకు అధిక ఉష్ణ ముప్పు ఉందన్న నివేదిక



హైదరాబాద్ : ప్రపంచంలో అత్యధిక ఉష్ణోగ్రతల ముప్పును ఎదుర్కొంటున్న నగరాల జాబితాలో హైదరాబాద్ కూడా చేరింది. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ తాజాగా వెల్లడించిన ఒక అధ్యయనం ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉష్ణ ప్రమాదాలు పొంచి ఉన్న

(మిగతా 2వ పేజీలో)

## తొలి వానకే చేతులెత్తేసిన సర్కార్: కేటీఆర్

నైరుతి రుతుపవనాల రాకతో హైదరాబాద్‌లో భారీగా కురిసిన తొలి వాన

చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ జలమయమయ్యాయన్న కేటీఆర్

కాంగ్రెస్ సర్కార్ కేవలం రాజకీయాలపైనే దృష్టి పెడుతోందని విమర్శ

హైదరాబాద్ : నైరుతి రుతుపవనాల రాకతో హైదరాబాద్‌లో కురిసిన తొలి పెద్ద వానకే నగరం అతలాకుతలమైంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. 'తొలి వానకే చేతులెత్తేసిన సర్కార్' అంటూ సోషల్ మీడియా వేదికగా ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ శాఖను తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నగర ప్రజలు గంటల తరబడి ట్రాఫిక్‌లో నరకం చూస్తున్నా కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వర్షాకాలం కంటే ముందే ఎస్ఎన్‌డీపీ, ఎస్ఆర్‌డీపీ పథకాల ద్వారా నాలాల పూడికతీత, వ్యర్థాల తొలగింపు పనులను

(మిగతా 2వ పేజీలో)



## వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 11

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం భీమన్నవాడ కు చెందిన చిక్యాల రాజం తండ్రి పోశాలు వయసు 40 అనునతను వారి బంధువుల అంత్యక్రియలకు హాజరై అక్కడ బంధువులతో మద్యం తాగి అనంతరం స్నానం చేయుటకు ఇంద్రానగర్ శివారులో గల ఉడత గంగరాజు యొక్క వ్యవసాయ బావి కి వెళ్లి వ్యవసాయ బావిలో స్నానం చేస్తుండగా చిక్కాల రాజం ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ఊపిరడక చనిపోయినాడు అని మృతుని భార్య అయిన చిక్కల చంద్రకళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ సైఫుద్దీన్ తెలిపారు.





## బదిలీపై వెళ్తున్న కార్యదర్శికి వీడుగోలు పలికిన..గుజ్జ సర్పంచ్ ఎర్ర కవితా సైదులు

సంస్థాన్ నారాయణపురం,జూన్12, (వార్త మిర్రర్ ): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని గుజ్జ గ్రామం పంచాయతీ కార్యదర్శిగా సేవలందించిన లింగస్వామి బదిలీపై వెళ్తుండగా గ్రామ సర్పంచ్ ఎర్ర కవిత సైదులు,పాలకవర్గం,వీడ్కోలు సభను ఏర్పాటు చేసి సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పథకాలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ పారిశుద్ధ్యనికి పెద్దపీట వేసి గ్రామాన్ని ముందుకు నడిపినటువంటి పంచాయతీ కార్యదర్శి లింగస్వామి కి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా నూతనంగా పంచాయతీ కార్యదర్శులు బాధ్యతలను స్వీకరించిన అమరేందర్ కు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కార్యదర్శులు ఇద్దరికీ శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం,వార్డు మెంబర్లు,గ్రామప్రజలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా రామ్ ప్రసాద్ బిస్మిల్ జయంతి వేడుకలు

వార్త మిర్రర్, మందమర్రి జూన్ 11:



పట్టణంలోని మాజీ ఆర్మీ జవాన్, సింగరేణి ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ కుమార్ పివ్ హాల్,రాణి పివ్ హాల్ దంపతులు గురువారం తమ నివాసంలో రాంప్రసాద్ బిస్మిల్ జయంతినీ పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమర యోధుల చరిత్రను నేటి యువతకు తెలియజేయాలని, మహనీయుల జయంతి, వర్ధంతిలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాంప్రసాద్ బిస్మిల్ 1887 జూన్ 11న బ్రిటిష్ ఇండియాలో వాయువ్య సరిహద్దు ప్రావిన్స్ లోని షాజహాన్ పూర్ లో జన్మించాడని, హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ అనే విప్లవ సంస్థ వ్యవస్థాపక సభ్యుల్లో బిస్మిల్ ఒకరన్నారు. మణిపూర్ కుట్రలో 1925 కకోరి కుట్ర వంటి వాటిలో పాల్గొని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాడ న్నారు. స్వామి దయానంద సరస్వతి రాసిన సత్యార్థి ప్రకాష్ పుస్తకం స్ఫూర్తినివ్వగా అతను ఆర్య సమాజ్ సంస్థతో అనుబంధం కలిగి ఉండేవాడన్నారు.1927 డిసెంబర్ 19న బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి రాంప్రసాద్ బిస్మిల్ స్వతంత్ర సమర యోధుడయ్యాడనీ ఆయన సేవలను కొనియాడారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనీ బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడి ప్రాణత్యాగం చేసిన గొప్ప దేశభక్తుడనీ ఆయన సేవలను గుర్తు చేశారు.





## ఆలేరు నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా పండుగ

### - హాజరైన రాష్ట్ర నాయకులు గడ్డం సంతోష్- సునీల్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

ఆలేరు నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో జెండా పండుగ కార్యక్రమం ఆలేరు నియోజకవర్గ పరిధిలో ఘనంగా జరిగింది. ఈ పండుగకు లో భాగంగా విచ్చేసినటువంటి నియోజకవర్గ అబ్జర్వర్ గడ్డం సంతోష్, సుశీల్ మరియు మండల అధ్యక్షులు విజయ్ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి కందడి మణిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు పార్టీ కార్యకర్తలు, అభిమానులు కోలహాలతో జండా పండగ విజయవంతం చేయడం జరిగింది

# ఒప్పందానికి చేరువలో..

అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం దాదాపు ఖరారైనట్లేనని పేర్కొన్నాయి. పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని వెల్లడించాయి. అణ్వాయుధ పరీక్షలకు దూరంగా ఉండాలని, శుద్ధి చేసిన యురేనియంను తమకు అప్పగించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు. అయితే, దీనికి ఇరాన్ ఇప్పటిదాకా బహిరంగంగా అంగీకరించలేదు.

**ఆ నిజాన్ని ఇరాన్ అర్థం చేసుకోవాలి**

ఇరాన్‌తో ఇప్పందం చాలావరకు కుదిరిందని ట్రంప్ శనివారం ప్రకటించారు. ఈ విషయంలో భాగస్వా మిగా ఉన్న మిత్రదేశాలతో మాట్లాడానని చెప్పారు. "ఇరాన్‌తో చర్చలు క్రమబద్ధంగా, నిర్మాణాత్మకంగా సాగుతున్నాయి. సమయం మనకు అనుకూలంగా ఉన్నందున, ఒప్పందానికి తొందరపడవద్దని నా ప్రతినిధులకు తెలియజేశా. ఇరు పక్షాలు కొంత సమయం తీసుకుని సరైన నిర్ణయానికి రావాలి. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలి"అంటూ ఆదివారం సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. ఇరాన్‌తో అమెరికా సంబంధాలు మరింత ఫలవంతంగా మారుతున్నాయని ఉద్ఘాటించారు. ఒప్పందం కుదిరి, ధ్రువీకరించబడి, సంతకం చేసే వరకూ ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనం పూర్తి స్థాయిలో కొనసాగుతుందని స్పష్టంచేశారు. ఇజ్రాయెల్, అరబ్ దేశాల మధ్య దౌత్య, ఆర్థిక, భద్రతా సంబంధాలను నెలకొల్పే అబ్రహం ఒప్పందంలో చేరాలని ఇరాన్‌ను ట్రంప్ ఆహ్వానించారు. అయితే, అణ్వాయుధాన్ని లేదా బాంబును అభివృద్ధి చేయలేమని లేదా సమకూర్చుకోలేమన్న నిజాన్ని ఇరాన్ అర్థం చేసుకోవాలన్నారు.

**మరికొన్నిగంటల్లో శుభవార్త: రూబియో**

ఇరాన్‌తో చర్చల్లో గణనీయమైన పురోగతి సాధించినట్లు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో తెలియజేశారు. రాబోయే కొన్ని గంటల్లోనే శుభవార్త వినే అవకాశం ఉందని చెప్పారు. ఇరాన్‌తో ఒప్పందంపై అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా ప్రకటన చేస్తారని సంకేతాలిచ్చారు. రూబియో ఆదివారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. వివాదాన్ని పరిష్కరించేందుకు సంబంధిత ముసాయిదాపై గత 48 గంటల్లో జరిగిన చర్చల్లో పురోగతి సాధించామని పేర్కొన్నారు. కానీ, ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని వివరించారు. ఇరాన్ వద్ద ఎప్పటికీ అణ్వాయుధాలు ఉండకూడదనేదే అంతిమ లక్ష్యమని స్పష్టంచేశారు. ఇరాన్ అణ్వాయుధాలు కలిగి ఉండడానికి వీల్లేదన్నారు.

# ప్రస్తుతానికి ఇబ్బందులు తప్పవు

'ప్రపంచంలో వలసలను స్వాగతించే అతిపెద్ద దేశం అమెరికా'అని ఉద్ఘాటించారు. అక్రమ వలసదార్ల సవాలును పరిష్కరించడానికి వీసాల జారీలో సంస్కరణలు ప్రారంభించామని, ఇందులో భారత్‌ను ఎంతమాత్రం టార్గెట్ చేయడం లేదని వివరణ ఇచ్చారు. ఇటీవలి కాలంలో వీసా, వలస విధానాల్లో డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం చేసిన మార్పుల పట్ల భారత్ ఆందోళనను విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్.. మార్కో రూబియో దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ విధానపరమైన మార్పుల వల్ల చట్టబద్ధమైన వలసలు ప్రతికూలంగా ప్రభావితం కాకూడదని అన్నారు. ఎస్.జైశంకర్, రూబియో ఆదివారం ఢిల్లీలో సమావేశమయ్యారు. ప్రధానంగా భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై చర్చించారు. కీలక రంగాల్లో ఇరుదేశాలు పరస్పరం సహకరించుకోవాలని, కలిసికట్టుగా ముందుకెళ్లాలన్న అభిప్రాయానికి వచ్చారు. అనంతరం ఇరువురు నేతలు ఉమ్మడిగా మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజల మధ్య సంబంధాలే భారత్--అమెరికా సంబంధాలకు కీలకమని జైశంకర్ అన్నారు. అమెరికాల వీసాల జారీ విషయంలో భారతీయులు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి రూబియోకు తెలియజేశానని వెల్లడించారు. చట్టబద్ధంగా వెళ్లేవారిని ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదని కోరానని పేర్కొన్నారు. అక్రమ వలసలను అరికట్టే విషయంలో అమెరికాకు సహకరిస్తున్నామని గుర్తుచేశారు. చట్టబద్ధమైన వలసలకు



అడ్డంకులు సృష్టించవద్దని అమెరికాకు సూచించారు. అన్నింటికంటే ముఖ్యంగా రెండు దేశాల వ్యాపార, సాంకేతిక, పరిశోధన సహకారానికి వలసలు కీలకమని ఉద్ఘాటించారు. హెచ్--1బీ వీసా నిబంధనలను ట్రంప్ ప్రభుత్వం కఠినతరం చేయడం భారతీయులకు శరాఘాతంగా మారింది. గ్రీన్ కార్డు విషయలోనూ వారు ఆందోళనకు గురవుతున్నారు. గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలంటే స్వదేశానికి వెళ్లేలా నిబంధన తీసుకొచ్చారు. అమెరికా తన విదేశాంగ విధానాన్ని 'అమెరికా ఫస్ట్'గా నిర్దేశించుకుందని, భారతదేశానికి 'ఇండియా ఫస్ట్'విధానం ఉందని జైశంకర్ అన్నారు. స్వదేశీ జాతీయ ప్రయోజనాకు ఇరుదేశాలు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాయని వివరించారు.

**భారత్ మా లక్ష్యం కాదు**

గ్రీన్ కార్డ్ నిబంధనల్లో మార్పులపై ప్రశ్నకు రూబియో సమాధానమిస్తూ.. ప్రస్తుత వ్యవస్థను సంస్కరించే సమగ్ర విధానంలో ఇది ఒక భాగమని వెల్లడించారు. అమెరికాలో వలస సంక్షోభం నెలకొందని అంగీకరించారు. ఇది భారతదేశం వల్ల జరిగిందని తాను చెప్పడం లేదన్నారు. గత కొన్నేళ్లుగా 2 కోట్ల మందికి పైగా ప్రజలు చట్టవిరుద్ధంగా అమెరికాలోకి ప్రవేశించారని, ఆ సవాలును పరిష్కరించాల్సి ఉందని వివరించారు. ప్రస్తుత వ్యవస్థను సంస్కరించే ప్రక్రియలో భారత్ తమ లక్ష్యం కాదని బదులిచ్చారు. ఎప్పుడైనా ఒక సంస్కరణను చేపట్టినప్పుడు, ప్రజలు భాగస్వాములయ్యే వ్యవస్థలో మార్పు చేసినప్పుడు.. కొన్ని ఇబ్బందులను, అవరోధాలను సృష్టించే ఒక పరివర్తన కాలం ఉంటుందని వ్యాఖ్యానించారు. మన గమ్యం ఒక మెరుగైన వ్యవస్థగా, మరింత సమర్థవంతమైన వ్యవస్థగా ఉంటుందని భావిస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడున్న దానికంటే మెరుగైన, సుస్థిరమైన వీసా విధానాన్ని తీసుకురాబోతున్నామని వెల్లడించారు.

**మూర్ఖులు ఎక్కడైనా ఉంటారు**

అమెరికాలో భారతీయులు జాత్యహంకారాన్ని ఎదుర్కొంటున్నారనే ఆరోపణల్లో నిజం లేదని మార్కో రూబియో తెలిపారు. నిజంగా భారతీయులపై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్రంగా పరిగణిస్తామని అన్నారు. ఆన్‌లైన్‌లో, బయట కూడా వ్యాఖ్యలు చేసిన వారు కచ్చితంగా ఉంటారని నేను భావిస్తున్నానని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి దేశంలోనూ తెలివితక్కువ ప్రజలు, మూర్ఖులు ఉంటారని వ్యాఖ్యానించారు.

## తెలుగు రాష్ట్రాల్లో గాలివాన బీభత్సం... ముగ్గురి మృతి

**ఉక్కపోతతో ఇబ్బందిపడుతున్న పలు జిల్లాల్లో గాలి వాన బీభత్సం**

**ఏపీలోని అనకాపల్లి, కాకినాడ, తెలంగాణలోని నాగర్ కర్నూలు జిల్లాల్లో గాలితో కూడిన వర్షం**

**సత్యవరంలో కొబ్బరిచెట్లు నేలకూలి ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు కూలీలు**

గత కొన్నిరోజులుగా తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే శనివారం తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ గాలివాన బీభత్సం సృష్టించింది. ఏపీలోని అనకాపల్లి, కాకినాడ, తెలంగాణలోని నాగర్ కర్నూలు జిల్లాల్లో గాలితో కూడిన వర్షం అల్లకల్లోలం సృష్టించింది. గాలివాన బీభత్సం కారణంగా ఏపీలో ఇద్దరు, తెలంగాణలో ఒకరు మృత్యువాత పడ్డారు. పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.అనకాపల్లి జిల్లా నక్కపల్లి, పాయకరావుపేట మండలాల్లో దాదాపు అరగంట పాటు గాలి, వాన రావడంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. రమణయ్యపేట, ముకుందరాజుపేట, దోసలపాడు, చీడిక, జి.జగన్నాథపురం, గొడిచర్ల, డొంకాడ, చినదొడ్డిగల్లు, కాగిత జాతీయ. రహదారి వంటి గ్రామాల్లో ఇళ్లు దెబ్బతిన్నాయి.సత్యవరం గ్రామంలో కొబ్బరిచెట్లు నేలకూలి తమలపాకులు సేకరించే ఇద్దరు కూలీలు ప్రాణాలు కోల్పోయారు. ముకుందరాజుపేటలో ఇంటి రేకులు పడి ఇద్దరు మహిళలకు గాయాలయ్యాయి. గాలుల ప్రభావంతో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. మామిడి, అరటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

## రేపటి నుంచి 'రైతు గోస - బీజేపీ భరోసా' యాత్ర: రఘునందన్ రావు

రైతులతో రాజకీయాలు చేయడం రేవంత్ కు అలవాటుగా మారిందన్న రఘునందన్ రావు



అధికారులు ఇచ్చిన తప్పుడు నివేదికలను చూసి ప్రజలకు సీఎం తప్పుడు సమాచారం ఇస్తున్నారని విమర్శ ప్రభుత్వ వైఫల్యాలపై నేరుగా రైతులతోనే మాట్లాడిస్తామన్న బీజేపీ ఎంపీ రాష్ట్రంలోని వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రేపటి నుంచి 'రైతు గోస - బీజేపీ భరోసా' పేరిట ప్రత్యేక యాత్రను చేపట్టబోతున్నట్లు బీజేపీ ఎంపీ రఘునందన్ రావు వెల్లడించారు. ఈ యాత్రలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాల వద్ద బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెద్ద ఎత్తున పాల్గొంటారని ఆయన తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డికి రైతులతో రాజకీయాలు చేయడం అలవాటుగా మారిందని విమర్శించారు. రాష్ట్రంలో ఎనభై శాతం ధాన్యం కొనుగోలు ఎక్కడ జరిగిందో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. అధికారులు ఇచ్చిన తప్పుడు నివేదికలను చూసి సీఎం ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఆయనకు నచ్చిన జిల్లాకు వెళ్లి క్షేత్రస్థాయిలో నేరుగా రైతులతో మాట్లాడితే, కొనుగోళ్లు ఎంతవరకు జరిగాయో అసలు నిజాలు తెలుస్తాయని హితవు పలికారు.ఈ రెండు రోజుల యాత్రలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల మీద తాము నేరుగా రైతులతోనే మాట్లాడిస్తామని రఘునందన్ రావు పేర్కొన్నారు. తాము రాజకీయాలు చేయాలనుకుంటే వేరేలా చేస్తామని, కానీ తమకు కావాల్సింది కేవలం అన్నదాతల సంక్షేమమేనని స్పష్టం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో ప్రీపెయిడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్లు..

(మొదటి పేజీ తరువాయి)

కనెక్షన్లు మినహా మిగిలిన అన్ని గృహ, వాణిజ్య కనెక్షన్లకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయనున్నారు.గత ప్రభుత్వ ఒప్పందాన్నే అమలు చేస్తున్నాం: మంత్రి పొంగులేటి కేబినెట్ సమావేశం అనంతరం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడం, విద్యుత్ నష్టాలను తగ్గించడమే లక్ష్యంగా కేంద్రం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అయితే, ఈ ఆర్‌డీఎస్ఎస్ పథకంలో చేరాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తీసుకున్న నిర్ణయం కాదని ఆయన స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కేంద్ర విద్యుత్ శాఖ, తెలంగాణ ప్రభుత్వం, సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీల మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదిరిందని గుర్తుచేశారు. కానీ, నాటి ప్రభుత్వం ఆ ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లలేదని, అసెంబ్లీలో సుదీర్ఘంగా చర్చించిన తర్వాతే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు అయ్యే ఖర్చును పూర్తిగా ప్రభుత్వాలే భరిస్తాయని, వినియోగదారులపై ఎలాంటి ఆర్థిక భారం పడదని ప్రభుత్వం స్పష్టం చేసింది. మొత్తం వ్యయంలో 60% కేంద్ర ప్రభుత్వం, 40% రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని అధికారులు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యవసాయ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రసక్తే లేదని మంత్రి పొంగులేటి మరోసారి తేల్చిచెప్పారు. డిస్కంల ఆదాయ, వ్యయాల మధ్య అంతరాన్ని తగ్గించి, వాటిని ఆర్థికంగా బలోపేతం చేయడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. కాగా, విద్యుత్ ఛార్జీల పెంపు అంశం రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్‌సీ) పరిధిలోనే ఉంటుందని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు, ఛార్జీల పెంపునకు ప్రత్యక్ష సంబంధం లేదని అధికారులు స్పష్టం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

### ప్రధానోపాధ్యాయులు మారంపెల్లి ఆంజనేయులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 11

ప్రభుత్వ పాఠశాలు పేద, మధ్య తరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించే ముఖ్య కేంద్రాలుగా నిలుస్తున్నాయని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారంపెల్లి ఆంజనేయులు అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులు చేస్తున్న పని ప్రదేశానికి వెళ్లి తమ పిల్లలను వీరాపూర్ ప్రాథమిక పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు ఉచిత పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు ప్రత్యేకంగా అల్పాహారాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే బాధ్యత తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు అందరూ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుంపల నర్సారెడ్డి, నాయకులు దిండిగాల



రామస్వామి గౌడ్, ఇస్మాయిల్, అమరెల్లి ఉపాధ్యాయులు నాంపెల్లి హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి స్వర్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్, కారోబార్ ప్రశాంత్, మేట్లు ప్రశాంత్, అనుపాల్, లహరి, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం డివిజన్‌లో మంచినీటి సమస్య పరిష్కారానికి జలమండలి డీజీఎం కి వినతి పత్రం అందజేత

### బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చింతల రవి కుమార్ ఆధ్వర్యంలో నీటి కొరతపై జలమండలి డీజీఎం కి వివరించిన కాలనీ సంక్షేమ సంఘం నాయకులు

ఎల్బీనగర్ 11 జూన్:

వనస్థలిపురం డివిజన్ పరిధిలో నెలకొన్న తీవ్రమైన మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బి.ఆర్.ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు చింతల రవి కుమార్ ఆధ్వర్యంలో జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ (డీజీఎం) నాగరాజుకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చింతల రవి కుమార్ మాట్లాడుతూ వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో తాగునీటి సరఫరా సక్రమంగా జరగకపోవడం, తక్కువ ప్రెషర్ నీరు రావడం, సరఫరా సమయాలు పాటించక పోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు నిత్యావసరమైన తాగు నీటి కోసం గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల అవసరాల కోసం సరఫరా చేయాల్సిన నీటి ట్యాంకర్లను కొందరు వ్యక్తులు అక్రమంగా విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు ప్రజల నుండి వస్తున్నాయని, ప్రజల దాహాన్ని ఆసరాగా చేసుకుని నీటిని వ్యాపారంగా మార్చడం అత్యంత దురదృష్టకరమైన ఖండనీయమైన విషయమని పేర్కొన్నారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో తక్షణమే పరిస్థితిని సమీక్షించి, అవసరమైన ప్రాంతాలకు అదనపు నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయడంతో పాటు తగిన ఒత్తిడితో నిరంత రాయంగా మంచినీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను కోరారు. ట్యాంకర్ల ద్వారా నీటిని అక్రమంగా విక్రయిస్తున్న వారిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని



డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కొలిశెట్టి సంజయ్ కుమార్, వర్కింగ్ అధ్యక్షులు లగోని శ్రీధర్ గౌడ్, ప్రశాంతనగర్ కాలనీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస పురం కాలనీ అధ్యక్షులు దూసరి మధు గౌడ్, ఫేస్- 2, హుడా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనంద్ రాజ్, ప్రశాంత్ నగర్ ప్రధాన కార్యదర్శి బాబురావు, గడాల రాజు, పి.వి. నరసింహరావు, మిట్ట రామ్మోహన్, శ్రీనివాసరావు, అశోక్, రవికాంత్, ప్రకాష్, విజయ్ కుమార్ తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు, సంక్షేమ సంఘాల ప్రతి నిధులు మరియు కాలనీ ప్రముఖులు పాల్గొన్నారు.

# లంబాడీ అధికారులపై కక్షపూరిత చర్యలు సహించం

### ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే కుట్రలను తిప్పికొడతాం: డా. కరాటే రాజు నాయక్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 11: రాష్ట్రంలో లంబాడీ సమాజానికి చెందిన ఉన్నతాధికారులు, ఉద్యోగులపై వివక్షపూరిత వైఖరి ప్రదర్శిస్తున్నారంటూ తెలంగాణ లంబాడీల ఆత్మగౌరవ వేదిక, ఓయూ జేఏసీ చైర్మన్ డా. కరాటే రాజు నాయక్ ఆరోపించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద వివిధ గిరిజన, లంబాడీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో నెహ్రూ నాయక్‌తో కలిసి ఆయన మాట్లాడారు. లంబాడీ అధికారులపై వరుసగా ఏసీబీ దాడులు జరగడం గిరిజన సమాజంలో తీవ్ర ఆందోళనకు కారణమవుతోందన్నారు. అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడాన్ని వ్యతిరేకించడం లేదని, అయితే ఒకే వర్గానికి చెందిన అధికారులపై వరుస చర్యలు జరుగుతున్నాయనే భావన ప్రజల్లో బలపడుతోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో లంబాడీ సమాజం కీలక పాత్ర పోషించిందని, విద్య, వైద్యం, ఇంజినీరింగ్, పోలీస్, రెవెన్యూ తదితర రంగాల్లో వేలాది మంది లంబాడీ అధికారులు, ఉద్యోగులు రాష్ట్ర అభివృద్ధికి విశేష సేవలు అందించారని తెలిపారు. అలాంటి సమాజానికి గౌరవం, గుర్తింపు, ప్రాధాన్యం దక్కాల్సి ఉండగా వివక్ష, అనుమానాలు పెరుగుతున్నాయనే భావన కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో లంబాడీ సమాజం కీలక పాత్ర పోషించినప్పటికీ, మంత్రి పదవి కల్పించకపోవడం, గిరిజన సంక్షేమానికి తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడం, లంబాడీల సమస్యలను నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. లంబాడీ సమాజానికి తగిన బడ్జెట్ కేటాయింపులు, కార్పొరేషన్లలో ఖాళీల భర్తీ, యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో ఉన్న గిరిజన ప్రజాప్రతినిధులు, లంబాడీ నాయకులు మౌనం వీడి సమాజ సమస్యలపై



స్పందించాలని కోరారు. చట్ట అమలు పేరుతో ఒక వర్గాన్ని మాత్రమే లక్ష్యంగా చేసుకున్నారనే భావన కలిగించే చర్యలు ప్రభుత్వ విశ్వసనీయతను దెబ్బతీస్తాయని హెచ్చరించారు. లంబాడీలు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములని, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఏ ప్రయత్నాన్నైనా ప్రజాస్వామ్య పద్ధతుల్లో బలంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన చైతన్య వేదిక ఓయూ జేఏసీ నాయకులు నెహ్రూ నాయక్, అల్ ఇండియా ట్రైబల్ జేఏసీ నాయకుడు రవీందర్ నాయక్, తెలంగాణ గిరిజన శక్తి వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బు నాయక్, ప్రధాన కార్యదర్శి విజయ్ నాయక్, సురేష్ నాయక్, ధారావత్ సురేష్ నాయక్, నరేష్ నాయక్, భాస్కర్ నాయక్, గోపి నాయక్ తదితర గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గో టు విలేజ్ కార్యక్రమం విజయవంతం చేయండి..

### యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 11

చౌటుప్పల్ మండల కేంద్రంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఈ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా భారతదేశంలో అనేకమైన సామాజిక ఉద్యమాలు సృష్టించి విజయం సాధించిన చరిత్ర ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఉందని ఆయన అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 30 సంవత్సరాల క్రితం ఏర్పడినటువంటి ఎమ్మార్పీఎస్ (దండోరా) ఉద్యమం ఆనాటి నుంచి నేటి వరకు అనేక ఉద్యమాలకు నాంది పలుకుతుందని అన్ని అన్నారు. ఎక్కడ ఏ జాతికి అన్యాయం జరిగిన న్యాయం వైపు ఉండి కొట్లాడే సంఘం ఎమ్మార్పీఎస్ అని అన్నారు. రాష్ట్రంలో వచ్చిన ఆరోగ్యశ్రీ పథకం కావచ్చు, వికలాంగుల, వితంతువుల పింఛన్లే కావచ్చు అన్నిటికీ ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితమే అదే విధంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఎమ్మార్పీఎస్ కీలక పాత్ర అని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితంగా వచ్చినటువంటి ఎస్సీ వర్గీకరణ ఫలాలను మాదిగ, మాదిగ ఉపకులాలన్నీ కూడా అందుకోవాలని అందులో భాగంగానే మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు



గ్రామాలకు తరలండి (గో టు విలేజ్) కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ నిర్వహిస్తుందని దాన్ని మండల వ్యాప్తంగా విజయవంతం చేయడానికి అందరూ కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాము,ఎమ్మార్పీఎస్ మున్సిపల్ అధ్యక్షులు ఎర్ర శంకర్,ఎమ్మార్పీఎస్ తాళ్ళసింగారం గ్రామ శాఖ అధ్యక్షులు దోనకోండ కీరణ్ కూమార్,ఉదరి యాదయ్య, బోయ జోసఫ్, బోయ సృజన్,లు పాల్గొన్నారు..

# నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

### -శంకరపల్లి సర్పంచ్ వెంకటేష్-

వార్త మిర్రర్ మందమర్రి, జూన్ 11: ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరమని నిరుపేదలు సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని శంకరపల్లి గ్రామ సర్పంచ్ పెరుమళ్ళ వెంకటేష్ కోరారు. గ్రామానికి చెందిన బండారి లత కు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 30 వేల చెక్కును గురువారం ఆయన అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కొరకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతల మణితేజ, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# బీనా గోయల్ జన్మదినం సందర్భం... అనాథ పాఠశాల విద్యార్థులకు అల్పాహారం

### అనాథ విద్యార్థులు కేక్ కట్ చేసి బినా గోయల్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు



వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

వనస్థలిపురం లో కృష్ణగోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో బీనా గోయల్ గారి జన్మదిన వేడుకలను అనాథ పిల్లల పాఠశాలలో ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు కేక్ కట్ చేసి బీనా గోయల్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. కపిల్ కుమార్ అగర్వాల్ గారితో పాటు సమితి పదాధికారులు మరియు సభ్యులందరూ పాల్గొని బీనా గోయల్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు



# ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య...

### బడిబాట కార్యక్రమంలో ఇటిక్యాల సర్పంచ్ నీరటి శ్రీనివాస్, జిల్లా ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 11

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఇటిక్యాల గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, జగిత్యాల జిల్లా ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి లు అన్నారు. ఇటిక్యాల ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో వారు పాల్గొని విద్యార్థుల చేర్పును పెంచేందుకు ఉపాధ్యాయ బృందంతో కలిసి ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటిక్యాల గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను రక్షించుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులందరు తమ బాధ్యత గా తీసుకోవాలని అన్నారు. గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదిన వారే ఉన్నత పదవులు, ఉన్నత శిఖరాలు అదిరోహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజెంగి రాజేశం, హన్మంతరావు, ఎద్దండి రమేష్ రెడ్డి, స్వర్ణలత, రాజం తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 11

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన పల్లపు శేఖర్ తండ్రి నరసయ్య 37 సంవత్సరాలు చేపలు పట్టడానికి వాగు కి వెళ్లి అక్కడ కరెంటు తీగతో మోటార్ యొక్క స్టార్టర్ డబ్బాలోని ఫీజు కు కరెంటు వైర్ ను అమర్చి దానితో చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోయినాడు. ఇట్టి సంఘటనపై మృతుని భార్య అయిన పల్లపు ఉమా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ సైఫుద్దీన్ తెలిపినారు.

### మూల్యాంకన వ్యవస్థలో లోపాలకు తావులేదు: ఉస్మానియా యూనివర్సిటీ .....నిర్లక్ష్యం తేలితే మూల్యాంకనదారులపై కఠిన చర్యలు లారీ వాల్యుయేషన్‌పై ఉన్నతస్థాయి సమీక్ష

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 11: పరీక్షల మూల్యాంకనం, పునర్మూల్యాంకనం (రీ వాల్యుయేషన్)పై వెలువడిన వార్తల నేపథ్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం స్పష్టత ఇచ్చింది. విశ్వవిద్యాలయంలో విద్యా సంబంధిత భద్రతా వ్యవస్థలు అత్యంత పటిష్టంగా, పారదర్శకంగా, డిజిటల్ రక్షణతో అమలవుతున్నాయని రిజిస్ట్రార్ ఆచార్య జి. నరేష్ రెడ్డి తెలిపారు. లా పరీక్షల పునర్మూల్యాంకనంలో అధిక సంఖ్యలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారనే వార్తలపై పరీక్షల విభాగం నుంచి వివరణ కోరినట్లు వెల్లడించారు. మూల్యాంకనం, పునర్మూల్యాంకన ప్రక్రియల్లో తప్పులకు ఆస్కారం లేదని పేర్కొన్న ఆయన, ఏదైనా నిర్లక్ష్యం జరిగినట్లు తేలితే సంబంధిత మూల్యాంకనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం నేతృత్వంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఇటీవల విడుదలైన లా విభాగం పరీక్షా ఫలితాల్లో మొత్తం 5,831 మంది విద్యార్థుల్లో 86 శాతం మంది తమ మార్కులపై సంతృప్తి వ్యక్తం చేయగా, కేవలం 14 శాతం మంది మాత్రమే రీ వాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకున్నారని పరీక్షల నియంత్రణాధికారి తెలిపారు. రీ వాల్యుయేషన్ అనంతరం సుమారు 300 మంది విద్యార్థుల మార్కులు లేదా గ్రేడ్‌లలో స్వల్ప మార్పులు చోటుచేసుకున్నాయని, ఇది మొత్తం విద్యార్థుల్లో కేవలం 5.14 శాతం మాత్రమేనని పేర్కొన్నారు. ఈ మార్పులు ఏ ఒక్క కోర్సుకు పరిమితం కాకుండా వివిధ కోర్సుల్లో స్వల్ప స్థాయిలోనే నమోదయ్యాయని వివరించారు. సబ్జెక్టివ్ ప్రశ్నాపత్రాల మూల్యాంకనంలో స్వల్ప వ్యత్యాసాలు సహజమని, ముఖ్యంగా న్యాయశాస్త్రం వంటి వివరణాత్మక సబ్జెక్టుల్లో ఇది సాధారణ విషయమేనని అధికారులు తెలిపారు. దీనిని వ్యవస్థాగత లోపంగా పరిగణించలేమని స్పష్టం చేశారు. మొదటి మూల్యాంకనానికి, పునర్మూల్యాంకనానికి మధ్య 10 శాతానికి మించి వ్యత్యాసం ఉన్నప్పుడే సవరించిన మార్కులను పరిగణనలోకి తీసుకునే కఠిన నిబంధన అమల్లో ఉందని గుర్తుచేశారు. విద్యార్థుల గుర్తింపు వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతూ ఆన్‌లైన్ మూల్యాంకన విధానాన్ని అమలు చేస్తున్నామని, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఎంపిక చేసిన స్వతంత్ర సబ్జెక్ట్ నిపుణుల ద్వారానే పునర్మూల్యాంకనం నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయం తెలిపింది. మూల్యాంకనంలో నిర్లక్ష్యం లేదా విద్యా ప్రమాణాల ఉల్లంఘనకు పాల్పడిన ఎగ్జామినర్లను శాశ్వతంగా తొలగించడంతో పాటు కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. న్యాయబద్ధమైన, ఖచ్చితమైన, సురక్షితమైన గ్రేడింగ్ విధానాన్ని అందించడంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.



పోలండ్‌లోని నోటెకా అభయారణ్యంలో ఈ భవంతి నిర్మాణం వివాదాస్పదంగా మారింది. నదిలో కృత్రిమ దీవిని ఏర్పాటు చేసుకుని, దానిపై మధ్యయుగాల శైలిలో దాదాపు ఎనిమిదేళ్లుగా నిర్మిస్తున్న ఈ భవంతి గురించిన వివరాలు ఇప్పటికీ పూర్తిగా ఎవరికీ తెలియవు. ఎవరు ఎందుకు ఈ భవంతిని నిర్మిస్తున్నారనే దానిపై అనేక వదంతులు ప్రచారంలో ఉన్నాయి. ఈ భవంతి నిర్మాణాన్ని 2015లో ప్రారంభించారు. దీని నిర్మాణం దాదాపు పూర్తయ్యే దశలో ఉంది. ఇది 2025 నాటికి పూర్తి కాగలదని అంచనా. అభయారణ్యంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఈ భవంతి గురించి జనాలకు కొంత ఆలస్యంగా తెలిసింది. దీనిపై స్థానిక పర్యావరణవేత్తలు గగ్గోలు చేయడంతో 2020లో ఏడుగురు కార్మికులను అదుపులోకి తీసుకున్నారు. ఏళ్ల తరబడి నిర్మాణం సాగుతున్నా, దీనిపై పట్టించుకోనందుకు స్థానిక గవర్నర్‌కు పదవి ఊడింది.


అయినా, ఈ భవంతి నిర్మాణం వెనుక ఎవరు ఉన్నారనేది మాత్రం స్పష్టంగా బయటపడలేదు. ఈ పరిణామాల తర్వాత కూడా ఈ భవంతి నిర్మాణం యథా ప్రకారం కొనసాగుతూనే ఉంది. ఈ భవంతి నిర్మాణానికి దాదాపు 75 మిలియన్ పౌండ్లు (రూ.78.94 కోట్లు) ఖర్చవుతుందని ఒక అంచనా. ఈ భవంతి నిర్మాణం వెనుక జాన్ కుల్సిక్ అనే పోలిష్ కోటీశ్వరుడు ఉన్నట్లు ఒక వదంతి ప్రచారంలో ఉంది.

నిజానికి అతడు ఈ నిర్మాణం ప్రారంభించే నాటికే 2015లో మరణించాడు. అయితే, తాను జీవించి ఉండగానే, మరణించినట్లు ప్రచారం చేసుకుని, తెరవెనుక ఉండి ఈ నిర్మాణం కొనసాగిస్తున్నాడనే ప్రచారం బలంగా ఉంది. పర్యావరణ నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ నిర్మాణాన్ని నిలిపివేయడానికి పోలిష్ అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా, అవేవీ నెరవేరలేదు. అలాగే ఈ



# 2023లో గూగుల్‌లో అత్యధికంగా ఏ ఫుడ్ కోసం వెతికారో తెలుసా?

ఈ ఏడాది ముగింపు దశకు చేరుకుంది. మరికొన్ని రోజుల్లోనే 2024లో అడుగు పెట్టబోతున్నాం. కొత్త ఏడాదికి స్వాగతం పలకడానికి అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. 2023లో ఫ్యాషన్, బ్యూటీ, ఫుడ్ విషయంలో అనేక కొత్త ట్రెండ్స్ వెలుగులోకి వచ్చాయి. ఈ ఏడాది ఫుడ్ రెసిపిల్లోనూ వెరైటీ ప్రయోగాలెన్నో చూశాం. అలా 2023లో గూగుల్‌లో అత్యధికంగా సెర్చ్ చేసిన 10 ఆహార పదార్థాలుఏంటో చూసేద్దాం.



**మిల్లెట్స్**

2023 సంవత్సరంలో గూగుల్‌లో అత్యధికంగా సెర్చ్ చేసిన ఆహార పదార్థాల్లో మిల్లెట్స్? పేరు ముందుంది. మిల్లెట్స్ తయారీ విధానం, దాని ప్రయోజనాలు తెలుసుకోవడానికి నెటిజన్లు ఎక్కువగా ఇంట్రెస్ట్ చూపించారు. దీనికి ప్రధాన కారణం.. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్, ఐక్యరాజ్యసమితి 2023ని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించడమే.

**అవకాడో**

అవకాడో ఒక అమెరికన్ ఫ్రూట్. దీన్ని తెలుగులో వెన్నపండు అంటారు. గూగుల్‌లో అత్యధికంగా వెతిక ఆహార పదార్థాల్లో అవకాడో ఒకటి. అవకాడలో విటమిన్లు, ఖనిజాలు, పోషకాలు పుష్కలంగా ఉండటం వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఈ ఫ్రూట్‌కి బాగా డిమాండ్ ఉంది. అరటిపండు కంటే అవోకాడోలో ఎక్కువ పొటాషియం ఉంది. అవకాడో తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ నుంచి డిన్నర్ వరకు అవకాడోను పలు స్మూతీల్లో, సలాడ్స్‌లో ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇది కాస్త కాస్ట్‌లీ అయినప్పటికీ అవకాడోలోని పోషకాలు, హెల్తీ ఫ్యాట్ ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఈ కారణంగానే గూగుల్ మోస్ట్ సెర్చ్‌డ్ ఫుడ్ ఐటెమ్స్‌లో ఒకటిగా నిలిచింది.

**మటన్ రోగన్ జోష్**

గూగుల్‌లో ఎక్కువగా సెర్చ్ చేసిన ఫుడ్ ఐటమ్స్‌లో మటన్ రోగన్ జోష్ మూడో స్థానం దక్కించుకుంది. ఇది పాపులర్ కశ్మీరీ వంటకం. నాన్ లేదా రైస్‌తో తినే ఈ స్పైసీ ఫుడ్‌కు మంచి ఆదరణ ఉంది. ఈ ఏడాది ఎక్కవుగా సెర్చ్ చేసిన టాప్-3 ఐటెం ఇది.

**కతి రోల్స్**

2023లో గూగుల్‌లో ఎక్కువగా వెతికిన ఆహార పదార్థాల్లో కతి రోల్స్ నాలుగో స్థానంలో నిలిచింది. కోల్‌కతాలోని పాపులర్ స్ట్రీట్‌ఫుడ్స్‌లో ఇది ఒకటి. రోల్స్‌లో స్టఫింగ్ కోసం వెజ్ లేదా నాన్‌వెజ్‌ను ఎంచుకోవచ్చు. వీటిని చట్నీ లేదా సాస్‌తో వడ్డిస్తారు.

**టిన్డ్ ఫిష్**

చేపల్లో ప్రోటీన్, ఒమేగా-2 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయన్న విషయం తెలిసిందే. 2023లో ఎక్కువగా సెర్చ్ చేసిన వంటకాల్లో టిన్డ్ ఫిష్ కూడా ఉంది. సలాడ్,శాండ్‌విచ్, పాస్తా,,క్యాస్రోల్ వంటకాల్లో ఎక్కువగా టిన్డ్ ఫిష్‌ను ఉపయోగిస్తారు.